

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం 6 ఫిబ్రవరి 2025 4 పేజీలు






## స్థానిక సంస్థల ఎన్నికలకు

# సర్వం సిద్ధం




- పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు
- త్వరలో వెలబడనున్న నోటిఫికేషన్
- బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రారంభం
- సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గుర్తుల నిర్ణయం
- రిజర్వేషన్లపై కొరవడిన స్పష్టత ముగిసిన అన్ని పాలకవర్గాల పదవీకాలం

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించే అవకాశాలు మెండుగా కనిపించడంతో ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటుంది. ఇప్పటికే తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. పోలింగ్ బూతులను సిద్ధంగా ఉంచారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రారంభమైంది. సర్పంచుల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నాటికి బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తిస్థాయిలో చేసేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుంది.సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు ఏఏ గుర్తులు కేటాయించాలో ఇప్పటికే నిర్ణయించారు. బ్యాలెట్ పత్రాలకు సంబంధించి రంగులను కూడా నిర్ణయించారు. ఫిబ్రవరి చివరి లేదా మార్చిలో ఎన్నికలు జరుగుతాయని బలంగా వాయిస్ వినిపిస్తుంది.

2లో



### క్షేత్రస్థాయిలో అధికారులు

## అంగన్వాడీలను తనిఖీ చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలోనిసిడిపిఓ లు, సూపర్వైజర్లు క్షేత్ర స్థాయి పర్యటనలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీ భవన నిర్మాణాలు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీడీపీఓలు, సూపర్వైజర్లు నెలలో కనీసం 20 అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని, కేంద్రాల్లో పారిశుధ్యం, నీటి సరఫరా, పౌష్టికాహారం, బాలామృతం, బియ్యం తదితర సరుకుల స్టాకు రిజిస్టర్లను పరిశీలించాలని, కేంద్రాలకు వచ్చే పిల్లల హాజరు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కొత్తగా నిర్మించే అంగన్వాడీ భవనాలు నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను జిల్లా సంక్షేమ అధికారిని పరిశీలించాలని సూచించారు. శిధిలావస్థలో ఉన్న భవనాల్లో కేంద్రాలను నడుపకూడదని తెలిపారు. జిల్లాలో అంగన్వాడీలకు స్వంత భవనాలు ఉండి విద్యుత్ సరఫరా లేని వాటికి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమున్న కేంద్రాలకు విద్యుత్ సరఫరాకు మీటర్ లను సరఫరా చేయాలనీ విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్ ను ఆదేశించారు. విద్యుత్ శాఖ ఏఈఈ, సూపర్వైజర్ (మిగతా 2లో)



## పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

### - నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సింధు శర్మ



**సూర్య నాగిరెడ్డి పేట్**

పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ పోలీస్ సిబ్బందికి సూచించారు. బుధవారం నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, సిఐ రవీందర్ నాయక్, స్థానిక ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదు దారుల ఫిర్యాదులు తీసుకొని ఫిర్యాదులపై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసులు వివరిస్తూ, ప్రజలకు (మిగతా 2లో)

### బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి బి ఫాం అందజేసిన

## రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి బీఫామ్ ను బుధవారం రోజున హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అందజేశారు.

# ఉత్తమ్ బీడీ కంపెనీపై చర్యలు తీసుకోవాలి

**సూర్య కామారెడ్డి**

తెలంగాణ బీడీ రోలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో లేబర్ కమిషన్‌కు వినతి పత్రం అందజేశారు. బీడీ కంపెనీపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీఈడీ రోలర్స్ యూనియన్ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ రామాయంపేట బ్రాంచ్ పేరుతో కామారెడ్డిలో 12 బీడీల కంపెనీలు విడివిడి గ్రామాలలో ఉన్నాయని అన్నారు. బీడీ కార్మికులకు ఈ కంపెనీ ఆకు తంబాకు ఇస్తుందన్నారు. ప్రతినెల చేసిన జీతం లో మాత్రమే 12 రోజులు మాత్రమే పిఎఫ్ కటింగ్ చేస్తున్నారు. కార్మికులను అన్యాయం చేయించుట గ్రాడ్యూటీ డబ్బులు చెల్లించడం లేదన్నారు జిల్లా కేంద్రంలో స్నేహపురి కాలనీలో, దేవున్ పల్లి, పేట్ లింగంపేట్ ఎల్లారెడ్డి గొల్లపల్లి అక్కపూర్ మల్కాపూర్ చిన్న మల్లారెడ్డి లో ఉత్తమ్ బీడీ కంపెనీలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కంపెనీలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు ఆకు తక్కువగా ఇస్తున్నందున కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఆకు కనిపెట్టి నష్ట పోతున్నారన్నారు.



కంపెనీలో పని చేస్తున్న బీడీ కార్మికులకు నెల రోజుల పని చేసిన ప్రతి కార్మికురాలికి తన ప్రావిడెంట్ ఫండ్ కటింగ్‌లో జాప్యం జరుగుతుందన్నారు. ప్రతి కార్మికులు తన నెల జీతంలో నుండి 12రోజులు మాత్రమే ప్రావిడెంట్ ఫండ్ జమ చేయడం జరుగుతుంద న్నారు. దీనివల్ల బీడీ కార్మికులు తమకు సర్వీస్ 10 సంవత్సరాల పనిచేసిన రాజీనామా చేస్తూ 20 సంవత్సరాల వయసుకు పెన్షన్ రావాలని కానీ కంపెనీలో పనిచేసే కార్మికులకు 20 సంవత్సరాలుగా పనిచేసిన రాజీనామా చేసిన పెన్షన్ రావడం లేదన్నారు. ఈ కంపెనీలో పనిచేయు బీడీ కార్మికులకు 1994 నుండి ఇప్పటివరకు ఏ కార్మికురాళ్లకు పనిచేసిన ఇంతవరకు రాజీనామా చేసిన ఆమోదించి గ్రాట్యుటీ యాక్ట్ 29/1972 ప్రకారం కంపెనీ పైన ఆదేశాలు పంపియాలని ఈ కంపెనీలో పనిచేసే మీ కంపెనీలో పనిచేసే 25 బ్రాంచ్ లలో పని చేయు బీడీ కార్మికులకు న్యాయం చేయవలసిందిగా ఉందని తెలిపారు. ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ మెస్ సిలినియర్స్ ప్రోవిజన్ యాక్ట్ 1982 ప్రకారం యాక్టర్ నెంబర్ 19/1982 ప్రకారం ఈ కంపెనీ యాజమాన్యాన్ని ద్వారా బీడి కార్మికులకు న్యాయం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీడీ రోలర్స్ యూనియన్ నాయకులు ఉప్పు లక్ష్మణ్, గంగాధర్, అడ్వైజర్ ఉప్పు శ్యామలత, ప్రధాన కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

## అటవీ భూములను కబ్జా చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు

**సూర్య రాజంపేట**

అటవీ భూములను ఎవరైనా వ్యక్తులు కబ్జా చేసిన అటవీశాఖ అధికారులపై ఎవరైనా దాడులు చేసిన కఠిన చర్యలు మంగళవారం ఎండిఓ రామకృష్ణ అన్నారు రాజంపేట మండలంలో షేర్ శంకర్ తండా గ్రామంలోని గ్రామంలోని కొందరు వ్యక్తులు సమీపంలోని ప్రాంతంలో బోర్వేసించడంతో విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు అటవీ ప్రాంతానికి చేరుకోగా గ్రామంలోని కొందరు వ్యక్తులు ఫారెస్ట్ అధికారులపై దాడులు చేశారు. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేశారు మంగళవారం ఫారెస్ట్ అధికారులు పోలీసు బలగాలు మధ్య షేర్ శంకర్ తండా రూపంలోని సమీపంలోని అటవీ ప్రాంతంలోకి ఎవరు వెళ్లకుండా ప్రాంతాన్ని సాయంతో సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో కందకాలు తీశారు.అధికారులపై జరిగిన దాడులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీసులు ముందస్తు చర్యలు భాగంగా గ్రామంలో పోలీసుల కవాతు నిర్వహించి ఎలాంటి సంఘటనలు ముందస్తు చర్యలు చేపట్టారు కార్యక్రమంలో సిఐ సంపత్ కుమార్ ఎస్సై పుష్పరాజ్ సంతోష్ ఓంకార్ వాసుదేవ్ ఎఫ్ ఎస్ ఓ సయ్యద్ బాబా బీట్ ఆఫీసర్లు పోలీస్ బలగాలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- సవరణ**

నిన్న వచ్చినటువంటి ఇదే వార్తలో ఎఫ్ ఎస్ ఓ సయ్యద్ బాబా తండావాసులను డబ్బులు అడిగారని, వాస్తవాన్ని తండావాసులను అడిగి తెలుసుకున్నాం. ఎవరు ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయలేదని తండావాసులు చెప్పడంతో ఎఫ్ ఎస్ ఓ సయ్యద్ బాబాపై వచ్చిన ఆరోపణల అవాస్తవమని వారు తెలిపారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

**సూర్య-నవీపేట్**



మండల కేంద్రంలో దోమల నివా రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్‌కు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేక అధికారి పాలనలో గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నా యని. ముఖ్యంగా దోమల తీవ్రత మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో రోజు రోజుకు ఎక్కువైతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధ ప్రతిపాదికన దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బాల గంగాధర్, బీజేవైఎం మండల అధ్య క్షుడు బండారి రాజశేఖర్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ మోస్రా గోపాల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్స్ వెంటనే చెల్లించాలి

**సూర్య- బిక్కనూర్**




పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్స్ వెంటనే చెల్లించాలని జిల్లా టీజీవీబీ అధ్యక్షులు గంధం సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం టీజీవీపి మండల శాఖ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్ లను విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిరసనగా స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా గంధం సంజయ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 7 కోట్ల 78 లక్షల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఒక లక్ష 91 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అలాగే వెంటనే విద్యశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అనుమతి లేకుండా ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్, కార్యకర్తలు నిశాంత్, సందీప్,యోగేష్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేసిన జాతీయ ఆరోగ్య మిషన్ ప్రాజెక్ట్ అధికారిని

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని కాచాపూర్, పెద్దమల్లారెడ్డి,ఇసన్నపల్లి, బిక్కనూర్ ఆరోగ్య ఉప కేంద్రాలను బుధవారం జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రాజెక్ట్ అధికారిని పద్మజ సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆరోగ్య సిబ్బందిని, రోగులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలను వేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని చెప్పారు. అలాగే మండలంలోని ఇస్సన్నపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల వైద్యురాలు దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సూపర్వైజర్ సువర్ణ, ఏఎన్ఎంలు హేమలత, యశోద, ఆరోగ్య ఉపకేంద్ర వైద్యుడు ప్రశాంత్ ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## జనవిజ్ఞాన వేదిక మీడియా సమావేశం

**సూర్య- నవీపేట్**



ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని బుధవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మూఢనమ్మకాల నిర్మూలనపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కోయేడి నర్సింలు మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలను నిర్మూలించాలని విజ్ఞాన సమాజం రూపొందించాలంటే విద్యార్థుల ఆలోచనలలో మార్పు రావాలని. అందులో భాగంగానే విద్యార్థుల్లో సైన్స్ దృక్పథం పట్ల జ్ఞానాన్ని పెంచే విధంగా విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈనెల 28న జరుపుకునే జాతీయ సైన్సు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జెవివి నాయకులు శ్రీరామ్ గౌడ్, లక్ష్మణ్ రాజ్, కిషన్, రాజశేఖర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య, లింగంపేట్**





లింగంపేట్ మండల కేంద్రంలోను వివిధ కాలనీలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు.బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బంది డ్రైనేజీలోని మురికిని తొలగిస్తూ శుభ్రం చేశారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు మురికి కాలువలను శుభ్రం చేయిస్తూ మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఈవో శ్రవణ్ కుమార్‌కు ఎంపీడీవో ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి

**- డీఎస్పీ వెంకటేశ్వరరావు**

**సూర్య మాక్లూర్**



సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని డీఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఉమెన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఇటీవల కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగిపోయాయన్నారు.బ్యాంకులు,క్రెడిట్ కార్డులతో మోసాలకు పాల్పడుతూ భారీగా డబ్బులు కొట్టేస్తున్నారన్నారు. ఓటిపిలు చెప్పవద్దన్నారు.సైబర్ నేరాల




గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలన్నారు. కార్యక్ర మంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ముఖిద్ పాషా,స్థానిక ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్

**సూర్య కామారెడ్డి**



ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ వారు నెల రోజులపాటు జనవరి 3 నుండి ఫిబ్రవరి 2 వరకు (3.1.2025 నుండి 2.2.2025 వరకు) ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన ఇంగ్లీష్ భాష నైపుణ్య శిక్షణ ముగింపుకార్యక్రమంలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు జి శాముకు (నిత్య) బి.ఏ.తృతీయ సంవత్సరం, భట్టు రాకేష్ బి.ఏ.ద్వితీయ సంవత్సరంలు పాల్గొన్న సందర్భంగా వీరిని ప్రిన్సిపల్ సర్టిఫికెట్ల అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు ఇంగ్లీష్ భాష నైపుణ్యాన్ని మరింత పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో కొనసాగుతున్న రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాలలో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహిస్తున్న గౌడ సంఘ సభ్యులను, ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మల్లుపేట భూమయ్య, సిద్ధి రాములు, మాజీ సర్పంచ్ స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ మంద నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి, సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో మాదిగ సంఘం వర్గీకరణ ఆమలు చేసిన రేవంత్ రెడ్డి చిత్రపటాని, అంబెడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చిట్యాల శ్రీనివాస్, రాజకుమార్, డి సాయన్న, బి. గంగాధర్, అజయ్ విట్టల్, సి హెచ్. గంగాధర్, ఆనంద్, నాగపూర్ మాదిగ సంఘ సభ్యులు, బాల్కొండ సంఘ సభ్యులు, బోదేపల్లి మాదిగ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

